


EVENING EDITION

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
శుక్రవారం
06-03-2026
పేజీలు: 02




## రాజ్యసభకు నితీశ్‌కుమార్!

జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ రాజ్యసభకు పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. రికార్డు స్థాయిలో 2005 నుంచి 10 సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన నితీశ్ త్వరలో బీహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడనుందని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా తన నిర్ణయాన్ని ప్రకటించారు. దీంతో బీహార్‌లో మొదటిసారిగా బీజేపీ అభ్యర్థి ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్నారు. అధికార ఎన్డీయే కూటమిలో బీజేపీ అతిపెద్ద పార్టీగా ఉన్నప్పటికీ పొత్తు ధర్మం పాటిస్తూ నితీశ్‌ను సీఎం పదవిలో కొనసాగించింది. ఇటు విధానసభలో, అటు పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో సభ్యునిగా ఉండాలని మొదటి నుంచీ కోరుకున్నానని నితీశ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెలలో జరుగనున్న రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వానికి తన సహకారం, మార్గదర్శనం తప్పక ఉంటాయని తెలిపారు.

# మృత్యుంజయ్ రివ్యూ

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీవిష్ణు నటించిన 'విష్ణు విన్యాసం' విడుదలైన వారం రోజులకే ఇప్పుడు 'మృత్యుంజయ్' అనే క్రైమ్ థ్రిల్లర్‌తో ఆయన ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సస్పెన్స్ థ్రిల్లర్ అంశాలతో ఈ చిత్రాన్ని మేకర్స్ రూపొందించారు. మరి ఈ సినిమా ఎక్స్‌క్లూజివ్ ప్రీమియర్ షో ఆధారంగా ఎలా ఉందో ఈ రివ్యూలో చూద్దాం. జయ్ అలియాస్ మృత్యుం జయ్ (శ్రీవిష్ణు) 'స్వేచ్ఛ' అనే వార్తాపత్రికలో పని చేస్తూ, మరణవార్తలకు సంబంధించిన యాడ్స్ కలెక్ట్ చేస్తుంటాడు. తన పనిలో దిట్ట అయినప్పటికీ, క్రైమ్ బ్యూరో విభాగంలో చేరాలనేది అతని లక్ష్యం. కానీ అనుభవం లేదన్న కారణంతో అతనికి ఆ అవకాశం దక్కదు. ఒకరోజు ఒక మరణవార్త యాడ్ కోసం వెళ్లిన జయ్‌కు ఆ మరణం వెనుక ఏదో తేడా ఉందనిపిస్తుంది. ఆ దిశగా అతను మొదలుపెట్టిన విచారణ అతన్ని ఒక పవర్‌ఫుల్ వ్యక్తి ఎదుట నిలబెడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది..? అనేది ఈ చిత్ర కథ. శ్రీ విష్ణు ఇప్పటివరకు కామెడీ జోనర్ సినిమాలతో ప్రేక్షకులను నవ్వించడం చూశాం. అయితే, ఇప్పుడు సరికొత్తగా ఆయన తన జోనర్ మార్చి ఒక అద్భుతమైన పర్ఫార్మర్‌గా 'మృత్యుంజయ్' చిత్రంతో మన ముందుకు వచ్చాడు. ఈ సినిమాలో ఆయన తన నటనతో ప్రేక్షకులను మెప్పించాడు. ఇలాంటి సీరియస్ పాత్రలో నటిస్తూ శ్రీ విష్ణు ఆడియన్స్‌కు సరికొత్త అనుభూతిని ఇచ్చాడు. ఒక వ్యక్తి చావుకి గల కారణాన్ని కనుక్కునేందుకు శ్రీవిష్ణు ఎందుకు ప్రయత్నిస్తున్నాడనే విషయాన్ని చాలా చక్కగా ప్రజెంట్ చేశారు. ఏదైనా సినిమాకు హీరోకు ఒక పవర్‌ఫుల్ విలన్ ఉంటే ప్రేక్షకుల్లో ఆ సినిమాపై మంచి ఆసక్తి క్రియేట్ అవుతుంది. 'మృత్యుంజయ్' సినిమాలో కూడా ఇదే జరిగింది. విలన్ పాత్రను రాసిన తీరు ఎంత బాగుందో వీర్ ఆర్యన్ పర్ఫార్మెన్స్ కూడా అంతే బాగుంది. హీరోతో పాటు విలన్ కూడా చాలా తెలివిగా ఉండటం, సెకండాఫ్‌లో వీరి మధ్య సాగే మైండ్ వార్ ఆకట్టుకుంటుంది. రెబా మోనికా జాన్ పోలీస్ పాత్రలో చక్కటి పర్ఫార్మెన్స్ ఇచ్చింది. చివర్లో ఆమె చేసిన యాక్షన్ కూడా ఆకట్టుకుంటుంది. ఈ సినిమాకు మరో ప్లస్ పాయింట్ ఏమిటంటే ఇందులో ఎలాంటి రొమాంటిక్ ట్రాక్ లేకపోవడం. 'మృత్యుంజయ్' ఒక హానెస్ట్ అటెంప్ట్ అయినా కూడా కొన్ని లోపాల వల్ల సినిమా నెక్స్ట్ లెవెల్‌కు వెళ్లలేదు. ముఖ్యంగా సినిమా ప్రారంభంలోని సీన్స్ ఈ చిత్రానికి ప్రధాన మైనస్ పాయింట్. కథను మొదలుపెట్టిన విధానం, హీరో నేపథ్యం మరియు అతని పాత్రను పరిచయం చేసిన తీరు అంతగా ఆకట్టుకోదు. ఫస్ట్ హాఫ్ చాలా క్యాజువల్‌గా సాగడంతో ప్రీ-ఇంటర్వెల్ పాయింట్ నుండే సినిమా అసలు వేగాన్ని పుంజుకుంటుంది. సినిమా మొదటి గంటలో పేసింగ్ సమస్యలు స్పష్టంగా కనిపిస్తాయి. ముఖ్యంగా శ్రీ విష్ణు మరియు అతని స్నేహితుల మధ్య వచ్చే సీన్స్ ఇంకా మెరుగ్గా తీర్చిదిద్దాల్సింది. ఈ సినిమా ఎంచుకున్న పాయింట్ అంత కొత్తదేమీ కాదు. కాబట్టి, ఏదో వైవిధ్యమైన కథను ఆశించి థియేటర్‌కు వెళ్లే ప్రేక్షకులకు కొంత నిరాశ తప్పదు. కాల భైరవ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రాణం





పోసింది. ఉత్కంఠ భరిత సన్నివేశాలను తన సంగీతంతో మరో స్థాయికి తీసుకెళ్లాడు. విద్యా సాగర్ సినిమాటోగ్రఫీ మరియు నిర్మాణ విలువలు బాగున్నాయి. దర్శకుడు శ్రీ హుస్సేన్ షా కిరణ్ హీరో, విలన్ మధ్య సాగే 'టామ్ అండ్ జెర్రీ' గేమ్‌ను చక్కగా హ్యాండిల్ చేశారు. అయితే ఫస్ట్ హాఫ్ మీద మరికొంత శ్రద్ధ పెట్టి ఉంటే బాగుండేది. ఓవరాల్‌గా చూస్తే.. 'మృత్యుంజయ్' ఒక డీసెంట్ క్రైమ్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను మెప్పిస్తుంది. శ్రీవిష్ణు కొత్త జోనర్ ఎంచుకోవడంతో పాటు తన పర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకుంటాడు. రెబా మోనికా జాన్, వీర్ ఆర్యన్ కూడా తమ పాత్రలతో మెప్పిస్తారు. సెకండాఫ్‌లో హీరో విలన్ మధ్య సాగే మైండ్ గేమ్ బాగుంటుంది. ఫస్ట్ హాఫ్ మాత్రం ఊహించిన స్థాయిలో లేకపోవడంతో ఓవరాల్ ఇంపాక్ట్‌పై ప్రభావం పడుతుంది. క్రైమ్ థ్రిల్లర్లను ఇష్టపడే వారు ఈ సినిమాను ఓ సారి ట్రై చేయవచ్చు.

## ఒంటి నిండా రంగులతో అప్సర రాణి

హీరోయిన్ అప్సర రాణి ఈరోజు హోలీ సందర్భంగా తన ఇన్ స్టాలో క్రేజీ ఫోటోస్ షేర్ చేసింది. ఒంటినిండా హోలీ రంగులతో దిగిన స్టిల్స్ నెట్టింట పంచుకుంది.అప్సర అందాల ఆరబోత..ఒంటినిండా రంగులు పూసుకొని అరాచకం! ఒంటినిండా రంగులు పూసుకుని అప్సర రాణి దిగిన క్రేజీ ఫోటోలు సోషల్ మీడియాలో సెగలు... చాలా మంది ముద్దుగుమ్మలు తక్కువ సినిమాలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. మంచి సినిమా పడితే స్టార్స్ గా మారిపోవాలని హీరోయిన్స్ ప్రయత్నిస్తున్నారు. దాంతో మంచి ఛాన్స్ దొరికితే తమ టాలెంట్ మొత్తం చూపించడానికి, అలాగే ఎలాంటి సాహసమైన చేయడానికి హీరోయిన్స్ రెడీ అవుతున్నారు. అయితే కొంతమంది ముద్దుగుమ్మలు కొన్ని సినిమాలతోనే పరిమితం అవుతున్నారు.



## హోంశాఖను ఓవైసీ బ్రదర్స్‌కు తాకట్టు పెట్టారు



తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిందని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి భద్రత లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఓడించి రమణారెడ్డి గెలవడం కాంగ్రెస్ కేడర్ జీర్ణించుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయకుండా బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం కక్ష సాధింపు కాదా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కామారెడ్డి, బాన్సువాడ, నాగర్‌కర్నూర్‌లో జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డినే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుందని తెలిపారు. ఎమ్మెల్యే రమణారెడ్డిని పరామర్శించడానికే బీజేపీ నాయకులు వస్తుంటే.. హౌస్ అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు. 6 గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని ప్రశ్నించారు.

## రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లపై భారీ గుడ్ న్యూస్





తెలంగాణలో మార్చి 6వ తేదీ నుంచి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి రేవంత్ సర్కార్ శ్రీకారం చుట్టింది. 99 రోజుల పాటు ఇది రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు జరగనుండగా.. ఈ ప్రోగ్రాంలో భాగంగా సంక్షేమ పథకాలను అమలు చేయనున్నారు. కొత్త పథకాల ప్రారంభంతో పాటు ఉన్న పథకాల్లో మరింతమందికి లబ్ది చేకూర్చనున్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడోసారి ఈ కార్యక్రమం చేపడుతున్నారు. దీంతో దీనిని అన్ని శాఖల అధికారులు బాధ్యత తీసుకుని విజయవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమం అమలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రభుత్వం ఇప్పటికే రూట్ మ్యాప్ సిద్ధం చేసింది. ఏయే పథకాలు ప్రారంభించాలి..? సంక్షేమ పథకాల ద్వారా ఎలా ప్రజలకు లబ్ది చేకూర్చాలి? అనే దానిపై యాక్షన్ ప్లాన్‌ను రూపొందించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్నవారికి ఇళ్లను మంజూరు చేయనుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తొలి విడతగా 3 లక్షల ఇళ్లను విడుదల చేసింది. ఇప్పుడు రెండో దశలో మరింత మందికి ఇళ్లను కేటాయించనుంది. స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోవాలనుకునేవారికి వీటిని మంజూరు చేయనుంది. ఇక రేషన్ కార్డుల కోసం నిరంతరం దరఖాస్తులు చేసుకునే ప్రక్రియను అమలు చేయనుంది. దీని వల్ల కొత్తగా రేషన్ కార్డు కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు. మీకు అర్హత ఉంటే అధికారులు పరిశీలన చేపట్టి రేషన్ కార్డు జారీ చేస్తారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు, జారీ ప్రక్రియను ప్రభుత్వం నిరంతరం చేపట్టనుంది. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి, అధికారులు జారీ చేయడానికి ఇక నుంచి ఎలాంటి గడువు అంటూ ఉండదు.

## రైతులకు తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త

మొక్కజొన్న రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. వారికి ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెండు, మూడు రోజుల్లో రైతుల అకౌంట్లో నగదు జమ కానున్నాయి. మొక్కజొన్న రైతులకు చెల్లించేందుకు మార్క్‌ఫెడ్‌కు రూ.171 కోట్లు తాజాగా ప్రభుత్వం విడుదల చేసింది. అవి మార్క్‌ఫెడ్ నుంచి రైతుల బ్యాంకు ఖాతాల్లో వేయనున్నారు. వానాకాలం పంట సీజన్‌కు సంబంధించి మార్క్‌ఫెడ్ 3.77 లక్షల టన్నుల మొక్కజొన్న రైతుల నుంచి సేకరించింది. దాదాపు 78,500 మంది రైతులు వీటిని విక్రయించారు. అయితే రైతులకు చెల్లించాల్సిన సొమ్ము ఇప్పటివరకు పెండింగ్‌లో ఉండగా.. విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పంట విక్రయించిన తర్వాత వారానికి ఒకసారి రైతుల అకౌంట్లలో డబ్బులు జమ అయ్యేవి. కానీ జనవరి 17 నుంచి నిధులు జమ కావడం లేదు. దీంతో సొమ్ము రాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలామంది ఎక్కువ ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయగా.. విక్రయించాక రూ. లక్షల్లో సొమ్ము రావాల్సి ఉంది. దీంతో ఖర్చుల కోసం డబ్బుల్లేక ఇబ్బందులు పడుతున్నారు. అయితే రెండు, మూడు రోజుల్లో డబ్బులు పడే అవకశం ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అటు మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతు భరోసా నిధులు జమ చేస్తామని సీఎం రేవంత్ గతంలో ప్రకటించారు. కానీ మున్సిపల్ ఎన్నికలు ముగిసి చాలా రోజులైన ఇంకా ప్రభుత్వం నుంచి విడుదల కాలేదు. దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు జమ చేస్తారనే దానిపై ప్రభుత్వం నుంచి ఎలంటి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో నిరాశ చెందుతున్నారు.



## పాక్‌లో కొవిడ్ తరహా ఆంక్షలు



అమెరికా-ఇరాన్ యుద్ధం సెగ పాకిస్థాన్‌ను కూడా తాకింది. హోర్ముజ్ జల సంధిని మూసివేయడంతో పాకిస్థాన్‌కు జరగాల్సిన చమురు దిగుమతులు నిలిచి పోయే ప్రమాదం ఏర్పడింది. ఇప్పటికే తీవ్ర నగదు కొరతతో కునారిల్లుతున్న పాకిస్థాన్.. దేశంలో నెలకొనబోయే చమురు కొరతను తలచుకుని ఉలిక్కిపడుతున్నది. దీంతో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం చమురు వినియోగాన్ని ఆదా చేసే ప్రయత్నాలు చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగా కొవిడ్ సమయంలో చేపట్టిన పొదుపు, జాగ్రత్త చర్యల్లాంటివే తిరిగి దేశంలో అమలు చేయాలని యోచిస్తున్నది. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్, విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులతో పాటు రోడ్లపై తక్కువ సంఖ్యలో మాత్రమే వాహనాలు తిరిగేలా చర్యలు చేపట్టనుంది. 47 లక్షల మంది పాక్ పౌరులు గల్ఫ్‌లోని వివిధ దేశాల్లో నివసిస్తున్నారు.

EVENING EDITION
శుక్రవారం |06 మార్చి 2026
www.suryaa.com 4PM
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని రివ్యూ





మన టాలీవుడ్ హిట్ జంటల్లో ఒకరైన నటుడు శివాజీ, లయ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. మొదట ఓటిటికి ప్లాన్ చేసిన ఈ సినిమా ఇప్పుడు థియేటర్స్ లో వచ్చింది. ఇక ఈ సినిమా ఎలా ఉందో సమీక్షలో చూద్దాం రండి.అన్నమయ్య జిల్లా, కొత్తపేట ప్రాంతంలో ఒక నిజాయితీ గల పంచాయితీ సెక్రటరీ శ్రీరామ్ (శివాజీ) తన భార్య ఉత్తర (లయ), కొడుకు మిట్టు (రోహన్) లతో సింపుల్ లైఫ్ స్టైల్ జీవనం సాగిస్తారు. అయితే ఓ రోజు ఆ ఏరియా ఎస్సై విక్రమ్ వాసుదేవ్ (ప్రిన్స్) తో ఓ గొడవ అవుతుంది. ఇంకో సందర్భంలో శ్రీరామ్ లేనప్పుడు తన ఇంటికి కూడా వస్తాడు. కానీ శ్రీరామ్ వచ్చేసరికి ఆ ఎస్సై చనిపోయి ఉంటాడు. మరి ఈ షాకింగ్ పరిస్థితితో శ్రీరామ్ ఏం చేసాడు? అసలు ఆ ఎస్సై ఎలా చనిపోయాడు? దానికి కారణం ఎవరు? ఈ ఊహించని పరిస్థితి నుంచి తన ఫ్యామిలీ ఎలా బయటపడింది అనేవి తెలియాలి అంటే ఈ సినిమా చూడాలి. ఇందులో నటుడు శివాజీ ఒక హానెస్ట్ పంచాయితీ సెక్రెటరీగా మంచి పెర్ఫామెన్స్ అందించారు. అలాగే తనకి వచ్చిన ఒక ఊహించని పరిస్థితి నుంచి ఎలా బయటపడాలి అనే ఓ సామాన్య భర్తగా, తండ్రిగా మంచి నటన కనబరిచారు. అలాగే లయతో కొన్ని సీన్స్ లో మంచి ఫన్ వారి కెమిస్ట్రీ ఆకట్టుకుంటుంది. అలాగే మాస్టర్ రోహన్ తనకి ఉన్న లిమిటెడ్ స్క్రీన్ టైం లో మంచి ఫన్ ని జెనరేట్ చేసాడు. అలాగే కొన్ని సీన్స్ లో లయ డీసెంట్ లుక్స్ తో మంచి నటన అందించారు. వీటితో పాటుగా సినిమాలో ఆలీపై కనిపించే ఓ చెక్ పాయింట్ కామెడీ సీన్ కూడా ఇందులో మెప్పిస్తుంది. ఈ సినిమాకు అతిపెద్ద మైనస్ ఏదన్నా ఉంది అంటే అది బలహీనమైన రైటింగ్ అని చెప్పాలి. కథలో సరైన డెవలప్మెంట్ లేదు అలాగే స్క్రీన్ ప్లే ప్రేక్షకుడిని ఆకట్టుకోవడంలో విఫలమైంది. అవసరం లేని అనేక సన్నివేశాలు మరియు పాత్రలు కథనాన్ని మరింత డల్ గా మార్చేసి విసుగు తెప్పిస్తాయి. అలానే ఈ చిత్రంలో ఉపయోగం లేని పాత్రలు చాలానే కనిపిస్తాయి. ముఖ్యంగా ఎమ్మెల్యే పాత్ర, తన చుట్టూతా డిజైన్ చేసిన సన్నివేశాలు ఏమాత్రం పొంతన లేకుండా బోరింగ్ గా అనిపిస్తాయి, పైగా అతని గ్యాంగ్ కూడా సినిమాలో ఎలాంటి ఇంపాక్ట్ చూపించలేకపోయింది. ధనరాజ్ పాత్రను చాలా సాధారణంగా పరిచయం చేసి, చివర్లో అతని క్యారెక్టరైజేషన్‌లో చూపించిన సడెన్ ఛేంజ్ అంత నాచురల్ గా అనిపించదు. మరో ప్రధాన లోపం ఏమిటంటే, సినిమాలో ఒక శవాన్ని మాయం చేయడమనే సీరియస్ నేపథ్యంలో సాగే కథ అయినప్పటికీ, పాత్రలు చూపే ప్రవర్తన మాత్రం వాస్తవానికి దూరంగా ఉంటుంది. ఉదాహరణకు, శవాన్ని వదిలించుకోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలో కూడా హీరోయిన్ పాత్ర అతిగా ఉత్సాహం ప్రదర్శిస్తూ కనిపిస్తుంది. ఒక డార్క్ కామెడీలో టెన్షన్ నుండే హాస్యం పుట్టాలి, కానీ ఇక్కడ ఆ సీరియస్‌నెస్ లోపించింది మరియు కామెడీ బలవంతంగా ఇరికించినట్లుగా ఉంది. అలాగే అలీ ఎపిసోడ్ ప్రధాన కథకు ఏమాత్రం సంబంధం లేకుండా కేవలం రన్‌టైమ్ పెంచడానికే పెట్టినట్లుగా ఉంది. ఇలానే చాలా సన్నివేశాలు ఒకదానికొకటి సంబంధం లేకుండా అతికించినట్లుగా అనిపిస్తాయి తప్ప, కథలో ఒక ఫ్లోలో ఉన్నట్టు అనిపించవు. ఈ సినిమాలో నిర్మాణ విలువలు పర్వాలేదు. రంజిన్ రాజ్ సంగీతం కూడా ఈ సినిమాలో పర్వాలేదు అనిపిస్తుంది. కెమెరా వర్క్ డీసెంట్ గా ఉంది. బాలు మనోజ్ డి ఎడిటింగ్ ఇంకా బెటర్ గా చేయాల్సింది. 2 గంటల 26 నిమిషాల నిడివిలో చాలావరకు సన్నివేశాలు తగ్గించాల్సింది. ఇక దర్శకుడు సుధీర్ సాయిరాం విషయానికి వస్తే.. తాను ఓ డార్క్ కామెడీ క్రైమ్ థ్రిల్లర్ ని ట్రై చేశారు కానీ తెరపై ఆవిష్కరించడంలో తాను బాగా తడబడ్డారు.మైథిలి కుమార్, సుధీర్ ల రైటింగ్ చాలా వీక్ గా ఉంది. వీటితో కథనం మరింత బలహీనంగా మారింది. వీటితో వీరి మాత్రం అంతగా మెప్పించలేదు.




## రెండోసారి ఫైనల్లో భారత్

పొట్టి ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. భారీ స్కోర్ల మ్యాచ్‌లో ఇంగ్లండ్ కడదాకా పోరాడిన వాంఖడేలో విజయంతో మురిసింది. జాకబ్ బెథెల్(105) భయపెట్టినా.. బుమ్రా(33-1), పాండ్యా(2-38)లు డెత్ ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థిని పడగొట్టారు. మ్యాచ్ చేజారుతున్న వేళ బౌండరీ లైన్ వద్ద అక్షర్ పటేల్.. తిలక్ వర్మ పట్టిన క్యాచ్‌లు భారత విజయంలో కీలకమయ్యాయి. ఉత్కంఠ రేపిన రెండో సెమీఫైనల్లో భారత్ అద్భుత విజయం సాధించింది. వెస్టిండీస్‌ను ఓడించిన ఆత్మవిశ్వాసంతో వాంఖడేలో ఇంగ్లండ్ బౌలర్లను ఉతికేస్తూ 253 రన్స్ కొట్టిన టీమిండియా.. రికార్డు ఛేదనలో ప్రత్యర్థి గొప్పగా పోరాడినా 246కే కట్టడి చేసింది. వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ ఫీల్డింగ్ మెరుపులు.. బుమ్రా, హార్దిక్ బౌలింగ్ టీమిండియాను గెలిపించాయి. 7 పరుగులతో విక్టరీ కొట్టిన టీమిండియా.. ఇంగ్లండ్‌పై వరుసగా రెండోసారి సెమీస్‌లో పైచేయి సాధించింది.

## ఓటీటీలో స్ట్రీమింగ్ కి వచ్చేసిన విత్ లవ్




తమిళ్ లో దర్శకునిగా తన మొదటి సినిమా టూరిస్ట్ ఫ్యామిలీ తో మంచి హిట్ అందుకున్న యువ దర్శకుడు అభిషన్ జీవిత్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రమే విత్ లవ్. కొత్త దర్శకుడు మదన్ తెరకెక్కించిన ఈ రోమ్ కామ్ ఎంటర్టైనర్ గత నెల వాలెంటైన్స్ డే కానుకగా తమిళ్, తెలుగులో విడుదల అయ్యింది. తెలుగులో కూడా ఈ సినిమా మంచి విజయం అందుకుంది. ఇలా ఓవరాల్ గా 30 కోట్లకి పైగా కలెక్ట్ చేసిన స్ సినిమా ఫైనల్ గా ఓటీటీలో స్ట్రీమింగ్ కి వచ్చేసింది. ఈ సినిమాని దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అందులో నేటి నుంచి ఈ సినిమా అందుబాటులోకి వచ్చేసింది.

# టెన్నిస్ ప్లేయర్ మైనేని సాకేత్ డిప్యూటీ కలెక్టర్‌గా నియామకం



అంతర్జాతీయ టెన్నిస్‌లో భారతదేశానికి, ప్రత్యేకంగా ఏపీకి పలు విజయాలు అందించి కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టిన అర్జున అవార్డు గ్రహీత మైనేని సాకేత్ తన కెరీర్‌లో మరో కీలక అడుగు ముందుకేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను డిప్యూటీ కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకంలో భాగంగా ఆయనకు ఎన్టీఆర్ జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారు. విజయవాడలోని కలెక్టరేట్‌లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ, సాకేత్‌కు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ... ఏషియన్ గేమ్స్‌తో పాటు పలు అంతర్జాతీయ టోర్నీల్లో పతకాలు సాధించి రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింపజేసిన సాకేత్‌కు ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చిందని అన్నారు. వచ్చే వారం ఏటీపీ ఛాలెంజర్ టూర్ కోసం ఐరోపా పర్యటనకు వెళుతున్న సాకేత్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని, అందుకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఏపీ ప్రభుత్వానికి మైనేని సాకేత్ కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించే విషయంలో ప్రభుత్వం ఇదే తరహా విధానాన్ని అవలంబిస్తోంది. ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్‌లో రాణించిన కడప జిల్లాకు చెందిన యువ క్రికెటర్ శ్రీచరణికి కూడా ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. ఆమెకు ఇప్పటికే రూ. 2.5 కోట్ల నగదు పురస్కారం అందించడంతో పాటు 500 గజాల ఇంటి స్థలం, డిగ్రీ పూర్తయిన తర్వాత గ్రూప్-1 స్థాయి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది.




## మూడో బిడ్డను కనే దంపతులకు రూ.25 వేలు

### ఏపీ సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనాభా సమతుల్యతను కాపాడేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో పడిపోతున్న జననాల రేటును అరికట్టి, జనాభా వృద్ధిని ప్రోత్సహించేందుకు సరికొత్త 'జనాభా నిర్వహణ విధానం' ముసాయిదాను ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం అసెంబ్లీలో ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మూడో బిడ్డను కనే దంపతులకు రూ. 25 వేల ప్రోత్సాహకం అందించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ముసాయిదా పాలసీ వివరాలను సీఎం వెల్లడిస్తూ.. మూడో బిడ్డకు ఐదేళ్ల వయసు వచ్చేవరకు నెలకు రూ. 1,000 చొప్పున పౌష్టికాహార సాయం, 18 ఏళ్ల వరకు ఉచిత విద్యను అందించనున్నట్లు తెలిపారు. పిల్లలు కనేవారిని ప్రోత్సహించేందుకు తల్లికి 12 నెలలు, తండ్రికి 2 నెలల పాటు సెలవులు మంజూరు చేసే యోచనలో ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) 1.5కు పడిపోయిందని, ఇది ఇలాగే కొనసాగితే జపాన్, ఇటలీ మాదిరిగా వృద్ధుల జనాభా పెరిగి, యువత సంఖ్య తగ్గే ప్రమాదం ఉందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా సమతుల్యత కోసం టీఎఫ్ఆర్ రేటును 2.1కి పెంచడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గతంలో ఫ్యామిలీ ప్లానింగ్ (కుటుంబ నియంత్రణ) నినాదం ఉండేదని, ఇప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా 'పాపులేషన్ కేర్' (జనాభా సంరక్షణ) విధానానికి మారుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనను ఇప్పటికే కూటమి ప్రభుత్వం తొలగించిందని గుర్తుచేశారు. మాతృత్వ, శక్తి, క్షేమ, నైపుణ్యం, సంజీవని అనే ఐదు దశల విధానంతో ప్రజలకు అండగా ఉంటామన్నారు. పిల్లలు లేనివారి కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లో పీపీపీ పద్ధతిలో ఐవీఎఫ్ సేవలు అందిస్తామని తెలిపారు. ఈ పాలసీపై నెల రోజులు చర్చించి, మార్చి నెలాఖరుకు ఖరారు చేసి, ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తామని సీఎం ప్రకటించారు.

# త్రిషతో కలిసి పెళ్లికి వెళ్లిన విజయ్



తమిళ స్టార్ హీరో, విజయ్ ఇటీవలి కాలంలో రాజకీయంగానే కాక వ్యక్తిగత జీవితంలో కూడా వార్తల్లో నిలుస్తున్నారు. ఒకవైపు ఆయన రాజకీయ పార్టీ టీవీకే కార్యకలాపాలు కొనసాగుతుండగా, మరోవైపు ఆయన కుటుంబ జీవితానికి సంబంధించిన అంశాలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల సంగీత తన భర్త విజయ్‌తో విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించడం సంచలనంగా మారింది. ఈ సందర్భంగా ఆమె కొన్ని కీలక వ్యాఖ్యలు కూడా చేశారు. విజయ్ ఒక హీరోయిన్‌తో సన్నిహిత సంబంధం పెట్టుకున్నారని ఆరోపించిన ఆమె, తనకు న్యాయం జరగకపోతే ఆ నటి ఎవరో బయటపెడతానని పేర్కొనడం పెద్ద చర్చకు దారి తీసింది. ఆమె చేసిన ఈ ఆరోపణలు అప్పటి నుంచి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ పరిస్థితుల్లో తాజాగా ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చెన్నైలో జరిగిన ప్రముఖ సినీ నిర్మాత కళాపతి ఎస్ సురేశ్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు విజయ్ హాజరయ్యారు విజయ్ . ఆ వేడుకకు ఆయనతో పాటు ప్రముఖ నటి త్రిష కూడా వెళ్లారు. ముఖ్యంగా విజయ్, త్రిష ఇద్దరూ ఒకే కారులో కార్యక్రమానికి రావడం అక్కడి అతిథుల దృష్టిని ఆకర్షించింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వివాహ వేడుకలో విజయ్ సిల్క్ షర్ట్, ధోతీ ధరించి సంప్రదాయ వేషధారణలో కనిపించగా, త్రిష కూడా అదే రంగుకు సరిపోయే చీరలో మెరిసారు. ఇద్దరూ వేడుకలో చాలా ఆనందంగా పాల్గొనడం గమనార్హం. దీంతో సంగీత చేసిన ఆరోపణల్లో పేర్కొన్న నటి త్రిషేనేమో అనే అనుమానాలను తమిళ మీడియా వ్యక్తం చేస్తోంది.

# ఆ ఒక్క తప్పే మ్యాచ్‌ను మలుపు తిప్పింది

## ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్



టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో భారత్ చేతిలో ఓటమికి ఫీల్డింగ్‌లో చేసిన తప్పిదాలే కీలకమని ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ అంగీకరించాడు. ముఖ్యంగా సంజూ శాంసన్ క్యాచ్ జారవిడచడం తమను తీవ్రంగా దెబ్బతీసిందని మ్యాచ్ అనంతరం అతడు పేర్కొన్నాడు. ఫీల్డింగ్‌లో తమ ప్రణాళికలను సరిగ్గా అమలు చేయలేకపోయామని, పిచ్‌ను అంచనా వేయడంలోనూ విఫలమయ్యామని తెలిపాడు. ఈ ఓటమికి పూర్తి బాధ్యత తానే స్వీకరిస్తున్నట్లు స్పష్టం చేశాడు. మ్యాచ్ అనంతరం బ్రూక్ మాట్లాడుతూ.. "తొలి ఇన్నింగ్స్‌లో పిచ్ స్పిన్‌కు అనుకూలిస్తుందని, బంతి నెమ్మదిగా వస్తుందని భావించాం. కానీ, బంతి బ్యాట్‌పైకి చక్కగా వచ్చింది. ఈ పరిస్థితులను సద్వినియోగం చేసుకున్న భారత్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ముఖ్యంగా శాంసన్ క్యాచ్ వదిలేసి నేను పెద్ద తప్పు చేశాను. ఈ విషయంలో పూర్తి బాధ్యత నాదే. ఫీల్డింగ్‌లో మేం మెరుగ్గా ఆడలేకపోయాం. భారత్ లాంటి బలమైన జట్టుపై ఇలాంటి తప్పిదాలు చేస్తే గెలవడం అసాధ్యం" అని విశ్లేషించాడు. ఇంగ్లండ్ చేసిన ఈ తప్పిదాలను సద్వినియోగం చేసుకున్న సంజూ శాంసన్ కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టు భారీ స్కోరు సాధించడంలో ప్రధాన పాత్ర పోషించాడు.



# సక్సెస్ చూసి చాలా కాలం అయ్యింది పాపం

బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నా బ్యాడ్ లక్ వెనకేసుకు తిరుగుతున్న ముద్దుగుమ్మ ఈ అమ్మడు. హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేసి మెప్పించింది ఈ భామ. చాలా మంది ముద్దుగుమ్మలు తక్కువ సినిమాలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. మంచి సినిమా పడితే స్టార్స్ గా మారిపోవాలని హీరోయిన్స్ ప్రయత్నిస్తున్నారు.దాంతో మంచి ఛాన్స్ దొరికితే తమ టాలెంట్ మొత్తం చూపించడానికి, అలాగే ఎలాంటి సాహసమైన చేయడానికి హీరోయిన్స్ రెడీ అవుతున్నారు. అయితే కొంతమంది ముద్దుగుమ్మలు కొన్ని సినిమాలతోనే పరిమితం అవుతున్నారు.